# ఒంటరి పూలబుట్ట

డా. రాళ్ళబండి కవితాప్రసాద్

# ఒంటరి పూలబుట్ట

(కవిత్వం)

డా. రాళ్ళబండి కవితా ప్రసాద్.

ONTARI POOLA BUTTA
Anthology of poetry

by
Dr. Rallabandi Kavitha Prasad

October, 2009

© with Author

Price: Rs. 100

For Copies:
Dr. Rallabandi Kavitha Prasad
Flat No. 203, Timbu Enclave,
Mothi Nagar, Erragadda,
Hyderabad- 500 018 INDIA
Phone: 040-23835748
Cell:+91-9949492626
email: kavithaprasadrv@yahoo.com

DTP by:
Samantha Graphics

“కోసిన
పూలన్నీ
కోవెలకెళ్లి పొయ్యాయి
ఈ
ఒంటరి పూలబుట్ట
తప్ప ..........”

పువ్వులు
ఆకుల్లా
గలగల్లాడవు
వాటిది
పరిమళ ధ్వని ..... 1

భూమి
భగవంతుడి భిక్షా పాత్ర!
నింపేవాళ్లకన్నా
దోచుకునే వాళ్ళెక్కువ - 2

గదిలోపలి
అధికారం కన్నా
వరండాల్లో తిరిగే
"పచార్ల"కు
పొగరెక్కువ! 3

కవి కన్నా
కవిత బరువెక్కువ
అందుకే
త్వరగా
వదిలించు కుంటాడు ..... 4

కెరటాల
జలజ్వాలా వలయాలతో
విస్తరించే వీరుడు సముద్రం!
హృదయం
నిశ్చల శాంతి కేంద్రం .....! 5

మేఘనాయిక మీద
మెరుపు దాడి -
ఉరుములు విలాపం!
వర్షం కన్నీరు - 6

పువ్వుకు తెలియదు
పరిమళం ప్రమాదమని,
స్త్రీకి తెలియదు
సౌందర్యం ప్రమాదమని. 7

అక్షరాల గదిలో
ఆలోచనల సంకెళ్లతో
అతడు బందీ –
ఇంతకీ చేసిన
నేరం
కవిత్వం! 8

అక్షరాల చెట్ల మీద
ఆలోచనల పక్షులు!
పూలు పండ్లు
కవిత్వం ..... 9

గుడిని పడగొట్టినా
దైవం నిలబడుతుంది -
గుండె బద్ధలైనా
ప్రేమ నిలిచే ఉంటుంది - 10

ఓహ్!
ఈ పద్యాన్ని
గుర్తు పట్టాను -
ఇది మారువేషంలో వచ్చిన
ప్రేయసి! 11

ఎడారిలో
ఒయాసిస్సు
ఎన్ని ఒంటెల
కన్నీరో ..... 12

గింజను లాలిస్తే
మొక్కవుతుంది -
మొక్కను ప్రేమిస్తే
పువ్వవుతుంది -
పువ్వుకు నమస్కరిస్తే
పండవుతుంది -
ఇది "ఫలశ్రుతి" 13

ఒంటరి గా
విషాద నేత్రాలలో
రాలే కన్నీరు .....
మెరపుల్లేని
రాత్రి వానలా ఆమె! 14

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=493**